జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

సోమవారం 14 జూలై 2025 పేజీలు : 13



## విద్యార్థి యువజన సంఘాల నాయకుల ముందస్తు అరెస్ట్

**మునగాల జులై 13 (ప్రజా జ్యోతి):-**

సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రంలో జరిగే రేషన్ కార్డుల ప్రారంభోత్సవ బహిరంగ సభ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటున్న సందర్భంగా ఎలాంటి నిరసనలకు తావు లేకుండా మునగాల మండలానికి చెందిన ఏఐఎస్ఎఫ్ ,డివైఎఫ్ఐ నాయకులను ముందస్తు అరెస్టు చేసిన మునగాల పోలీసులు.




# ఆస్తి ఇయ్యకపోతే అంతం చేస్తాం!

## వృద్ధ దంపతులకు పెద్ద కుమారుని కుటుంబం వేధింపులు

## పోలీసులను ఆశ్రయించిన వృద్ధ దంపతులు

మిర్యాలగూడ రూరల్, జులై 13,(ప్రజాజ్యోతి): మారుతున్న కాలంలో మానవ సంబంధాలు మనీ నీడలో మసిబారిపోతున్నాయి... మానవత్వం మంటగలిపే దారుణ ఘటనలు వెలుగుచూస్తున్నాయి... నవ మాసాలు మోసి కనీ పెంచి... రెక్కలు ముక్కలు చేసుకున్న కష్టార్జితం పంచినా... రెక్కలుడిగి.. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను కళ్ళలో పెట్టి చూసుకోవాల్సిన పెద్ద కుమారుడు... తమ జీవనం కోసం ఉంచుకున్న కాస్తంత ఆస్తిని తమకు ఇవ్వాలంటూ... లేకపోతే మీ అంతు చూస్తామంటూ... కుటుంబ సభ్యులతో కలిసి దాడి కి పాల్పడుతున్న అమానవీయ సంఘటన వేములపల్లి మండలం లోని శెట్టిపాలెం లో జరుగగా.... జవసత్వాలు ఉడిగిపోయి.. నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధ దంపతులు ఆదివారం తమ గోడును మిర్యాలగూడ డి.ఎస్.పి కార్యాలయంలో మొర పెట్టుకున్నారు. శెట్టిపాలెం గ్రామానికి చెందిన గగినేపల్లి అనసూర్యమ్మ, బుచ్చిరెడ్డి అనే వృద్ధ దంపతులు.ఆదివారం మిర్యాలగూడ సబ్ డివిజన్ పోలీసు కార్యాలయం వద్ద ఉండగా వారిని గమనించి విషయం తెలుసుకునేందుకు ప్రయత్నించిన విలేకరుల ఎదుట కన్నీటి పర్వంతమ వుతూ...తమ క(వ్య)థ ను వెల్లడించారు. తమకు ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు శ్రీనివాస్ రెడ్డి, చిన్నకుమారుడు శేఖర్ రెడ్డి లు.కాగా ఒక్కొక్కరికి మూడు ఎకరాల పది గుంటల చొప్పున పంట భూమిని పంచి ఇచ్చి, రిజిస్ట్రేషన్ చేసి, మరో మూడు ఎకరాల పది గుంటల భూమిని తమ జీవన కోసం తమ పేరిట ఉంచుకున్నట్లు చెప్పారు.




ఆస్తులు పంచుకున్న తమ ఇద్దరు కుమారులు తమ బాగోగులు పట్టించుకోక పోవడంతో చిన్న కుమా రుడి సంతానమైన మనవడు దిలీప్ రెడ్డి వద్ద తాము ఉంటున్నట్లు చెప్పారు. మనవడు దిలీప్ రెడ్డి తమను మంచిగా చూసుకుంటుండటంతో నమ్మకం కుదిరిన తాము తమ వాటా భూమిని మనవడు - మిగతా2లో

## పేదల పక్ష పార్టీ కాంగ్రెస్ పార్టీ

### పేదోడి సొంతింటి కల..... కాంగ్రెస్ తోనే సాధ్యం

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

### నార్కట్ పల్లి మండలంలో 26 గ్రామాలలో ఇందిరమ్మండ్ల కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వీరేశం

**నార్కట్ పల్లి జులై 13(ప్రజాజ్యోతి ప్రతినిధి ):**



పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ సర్కార్ తోనే సాధ్యమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం నార్కట్ పల్లి మండలంలోని 26 గ్రామాలలో నిరుపేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పక్ష పార్టీ అని అన్నారు. అదేవిధంగా ఇల్లు లేని నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు ఎమ్మెల్యే వీరేశం తెలిపారు. ఈ పథకం ద్వారా నాలుగు విడుతులలో 5 లక్షల రూపాయలు ఇస్తున్నామని పునాదులు కడితే లక్ష, స్లాబ్ లెవెల్ లక్ష, స్లాబ్ వేస్తే రెండు లక్షలు, గృహప్రవేశంకు ముందు లక్ష రూపాయలు మొత్తంగా 5 లక్షల రూపాయలు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకంలో డబ్బులు నేరుగా లబ్ధిదారుని ఖాతాలో జమవుతాయని మధ్య దళారీల చేతిలో మారే అవకాశం ఎట్టి పరిస్థితుల్లో లేదని అన్నారు. కాంగ్రెస్ హయాంలో పేదలకు సంక్షేమ పథకాలు ప్రతిష్టంగా అమలు చేసి ఇల్లు లేని నిరుపేదల కోసం ఇల్లు కట్టించి పేదోడి ఇంటికల నిజం చేయడం సంతోషకరమని ఎమ్మెల్యే ఆనంద వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఊశయ్య, సాట్టు సత్తయ్య, పాశం శ్రీనివాస్ రెడ్డి, వడ్డే భూపాల్ రెడ్డి, బండ సాగర్ రెడ్డి, అలుగుబెల్లి రవీందర్రెడ్డి, దొండ రమేష్, స్వామి, గడ్డం పశుపతి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## "పెన్షన్ దారుల గర్జనను" జయప్రదం చేయండి

**భూదాన్ పోచంపల్లి, జులై 13 (ప్రజాజ్యోతి)**



జిల్లా కేంద్రంలో తలపెట్టిన పెన్షన్ దారుల గర్జనను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. భూదాన్ పోచంపల్లి మండలంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి, ఆసరా పెన్షన్ దారుల పోరాట సమితి సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నాయకులు మల్యాల మధు ఇంచార్జ్ ల అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ధరణికోట నరసింహ మండల ఇంచార్జ్ సందల శ్రీనివాస్ మాదిగ మండల అధ్యక్షులు పాముకుంట్ల బస్సయ్య లు పాల్గొని వారు మాట్లాడుతూ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులు వృద్దులు, వితంతువులకు అందించే అన్ని రకాలైన ఆసరా పెన్షన్లు వెంటనే పెంచాలని డిమాండ్ చేస్తూ జులై 22 న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన ఛలో పెన్షన్ దారుల జిల్లా సన్నాహక గర్జనకు పెన్షన్ దారులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ తెలుగు రాష్ట్రాల్లో పెన్షన్ లు పెరగడం వికలాంగుల హక్కుల పోరాట సమితి,ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ గారి పోరాటాల ఫలితమే అని,వికలాంగులను ఇంటి వాళ్లే భారంగా భావించి దూరం పెట్టిన వారికి భరోసా గా నేను ఉంటా అని మంద కృష్ణ మాదిగ పెన్షన్ పెరగాలని పోరాటం చేసిన గొప్ప నేత అని కొనియాడారు. పెన్షన్ లను పెంచాలని ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని మానవతా కోణంలో ఆసరా లేని వారికి అండగా నిలవాలని వారు అన్నారు. అనంతరం వృద్ధుల, వితంతువుల ఆసరా పెన్షన్ దారుల పోరాట సమితి నూతన కమిటీలు ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో విహెచ్ పిఎస్ కన్వీనర్ ఎరుపుల శివయ్య మన్య లక్ష్మారెడ్డి కుక్క కుమార్ వెంకటేష్ పాముకుంట్ల మల్లేశం ఉపేందర్ కర్ణాకర్ కుమార్ రాములు ఆర్మల్ రెడ్డి శ్రీకాంత్ మంచాల నవీన్ యాదయ్య జంగయ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పదిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీలకు నగదు బహుమతి

**చదువుకునే విద్యార్థినీలకు పోటీతత్వం పెరగాలి.. కేజీబీవీలో కలియతిరిగి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే**

**తన సొంత ఖర్చులతో సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ**

**వంటశాలలో భోజనం సరిగా వండుతున్నారా..! లేదా అని తనిఖీ చేసిన ఎమ్మెల్యే**

**2025-2026 లో పదిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ ఉత్తీర్ణత సాధించిన వారికి నగదు పెంపు**

**మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెల్లడి**





**నాంపల్లి,జులై,13(ప్రజాజ్యోతి):** మర్రిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో 2024-2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో మొదటి స్థానం సాధించిన విద్యార్థికి 15,000 రూపాయలు, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థికి 10,000 రూపాయలు, తృతీయ స్థానం సాధించిన విద్యార్థికి 7,500 రూపాయల నగదు బహుమతిని అందించి, శాలువాతో సన్మానించి మెమెంటో లను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అందించారు. నగదు బహుమతిని స్వయంగా అందజేయడానికి మర్రిగూడ కేజీబీవీకి వెళ్లిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి సిబ్బంది, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.కేజీబీవీ అంతా కలియతిరిగి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండడం సంఖ్యకు అనుగుణంగా మౌలిక వసతులు లేవని సిబ్బంది విద్యార్థినులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వీటిలో ప్రధానమైనవి బాత్రూమ్స్, డార్మిటరీ హాల్స్ సమస్య విద్యార్థినులు పడుకోవడానికి సరిపడా రూములు లేవని, ఒక్కో రూములో 60 మంది విద్యార్థినులు పడుకోవాల్సి వస్తుందని సిబ్బంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే తన సొంత నిధులతో ఖాళీగా ఉన్న ఫస్ట్ ఫ్లోర్ పై నాలుగు రూములు నిర్మించి ఇస్తానని బాత్రూమ్స్ కూడా సరిపడా వెంటనే నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చి, తక్షణమే తన వ్యక్తిగత ఇంజనీర్ కు ఫోన్ చేసి రేపటినుండే నిర్మాణ పనులు మొదలుకావాలని ఆదేశించారు.వంటశాలకు వెళ్లి వండిన భోజనాన్ని తనిఖీ చేసి సరిగ్గా వండుతున్నారా..! లేదా అని ఆరా తీశారు.. తరగతి గదులకు వెళ్లి డార్మెటరీ హాల్స్ ను పరిశీలించి విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను కళ్లారా చూశారు.ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థినుల తరగతి గదికి వెళ్లి...ప్రభుత్వ విద్యను కాపాడడానికి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి పేద విద్యార్థిని విద్యార్థులకు ఆసరాగా ఉండడానికి తాను నగదు బహుమతిని అందిస్తున్నానని, ఈ సంవత్సరం పదవ తరగతి పరిచే విద్యార్థిని, విద్యార్థులు ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మార్కులు తెచ్చుకోవాలని సూచించారు.. వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు తాను ఇచ్చే నగదు బహుమతిని కూడా పెంచుతానన్నారు. పదవ తరగతిలో మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించిన వారికి 25 వేల రూపాయలు, ద్వితీయ స్థానం సాధించిన వారికి 15వేల రూపాయలు, తృతీయ స్థానం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు పదివేల రూపాయలు అందజేస్తానన్నారు..నేను కల్పించే ఈ ఆర్థిక ఆసరాతో మీరు పై చదువులు చదవడానికి తల్లిదండ్రుల పైన ఆధారపడాల్సిన అవసరం ఉండదన్నారు...తమ సమస్యను విని వెంటనే పరిష్కరిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ షేక్ హ్యాండ్ ఇవ్వడానికి పోటీపడ్డారు విద్యార్థినులు.

# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి





**భువనగిరి,ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి)**

భువనగిరి పట్టణంలో కుమ్మరి వాడలో,బోనాల పండుగ సందర్భంగాబి ఆర్ ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్,తాడూరి, బిక్షపతి,ఆధ్వర్యంలో కుమ్మరి సంఘం వారు,నిర్వహించిన బోనాల పండుగ ఉత్సవాలలో పాల్గొన్న,భువనగిరి నియోజక వర్గం,మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి కి కుమ్మరులు ఘన స్వాగతం పలకడం జరిగింది.అదే విధంగా,కుమ్మర్ల పోచమ్మ తల్లి ఆలయానికి విచ్చేసి పోచమ్మ తల్లి ని దర్శించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మాట్లాడుతూ పోచమ్మ తల్లి ఆశీర్వాదంతో భువనగిరి నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు, సుఖ సంతోషాలతో ఉండాలని అందరికీ,అంతా మంచి జరగాలని ఈ బోనాల పండుగను,అందరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు,ఏ వి కిరణ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి మాజీ కౌన్సిలర్ వెల్దుర్తి రఘునందన్ నాయకులు తాడెం, రాజశేఖర్,జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ సుభాష్,నితీష్, సూరజ్, యాస సంతోష్,సైదులు శివ కుమార్, విక్రమ్,కుమ్మరి కుల సభ్యులు కిష్టయ్య చంద్రయ్య, బాలసతయ్య సత్య నారాయణ,తాడూరి అంజయ్య,బాలశంకర్,రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## ఓపెన్ ఇంటర్ ప్రవేశాలకు ఈనెల 31 వరకు గడువు పెంపు



**నాంపల్లి,జులై,13(ప్రజాజ్యోతి):** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్)ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ ఇంటర్లో 2025- 2026 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు పొందేందుకు ప్రభుత్వం గడువు పెంచిందని నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల స్టడీ సెంటర్ కోఆర్డినేటర్, ప్రిన్సిపల్ గంధం మోహన్ రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 31 వరకు ప్రవేశాలను పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యాసకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు కళాశాల అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఎస్ .శ్రీనివాస్ 9160389007 ను సంప్రదించాలని సూచించారు.

## ఈ నెల 15న నారపరాజు రామచంద్రరావుకు సన్మానం



**కోదాడ టౌన్, జూలై 13 (ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక అయిన కోదాడ ప్రాంత వాసి మాజీ ఎమ్మెల్సీ నారపరాజు రామచంద్ర రావుకు కోదాడ సర్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 15న సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు తెలిపారు. స్థానిక బ్రాహ్మణ సంఘం భవనంలో ఉదయం 9 గంటలకు ఈ సత్కార కార్యక్రమం ఉంటుందని తెలిపారు. రామచంద్రరావుకు ఉచితరీతిన జరిగే ఈ సన్మాన కార్యక్రమానికి కోదాడ నియోజకవర్గం లో బ్రాహ్మణ సోదరులందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఐఐటి పట్టా పొందిన సాయి సంతోష్




**నడిగూడెం ,జులై 13 ,ప్రజా జ్యోతి:**

నడిగూడెం గ్రామానికి చెందిన బుస్సా సాయి సంతోష్ ఐఐటి గౌహతిలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఆదివారం పట్టా పొందారు. స్థానిక శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ నిర్వాహకులు బుస్సా మహేష్, సులోచనల కుమారుడు సాయి సంతోష్ ప్రాథమిక విద్యాభ్యాసం ఇదే పాఠశాలలో పూర్తిచేసి 10 ఇంటర్, శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో పూర్తి చేశారు. ఐఐటి గౌహతిలో కంప్యూటర్ సైన్స్ లో సీటు సాధించి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకొని కాన్వకేషన్ లో పట్టా పొందారు. సాయి సంతోష్ ను కుటుంబ సభ్యులు స్థానికులు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

## మరణించిన స్నేహితుని కుటుంబానికి 30 వేల సాయం



**సంస్థాన్ నారాయణపురం, జూలై 13, (ప్రజాజ్యోతి)**
సంస్థాన్ నారాయణపురం మండలం గుజ్జ గ్రామంలో తోటి స్నేహితుడు ఎర్ర పరమేష్ అకాల మరణం చెందడంతో అతని కుటుంబానికి 30500 రూపాయలను ఆర్థిక సాయం చేశారు. గుజ్జ గ్రామానికి చెందిన ఎర్ర పరమేష్ ఇటీవల అకాల మరణం చెందారు. అతనికి భార్య ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. ఎర్ర పరమేశ్ తో కలిసి 2006 లో పదవ తరగతి చదువుకున్న స్నేహితులు చందాలు వేసుకున్న డబ్బులను ఆదివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర పరమేశ్ స్నేహితులు ఎర్ర శ్రీశైలం, వస్కుల పరమేష్, బంగారు చంద్రశేఖర్, మైళ్ళ చంద్రశేఖర్, మేకల సైదులు, వస్కుల సైదులు, గంగాదేవి శ్రీను, గంగాదేవి స్వామి, దోడ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని కప్ప -కాముడు ఆట.



**మునగాల జూలై 13 ప్రజా జ్యోతి):-**
మునగాల మండలం ఈదుల వాగు తండా గ్రామంలో గిరిజన సంప్రదాయంలో విద్యార్థులు వర్షాలు కురవాలని పాడిపంటలు బాగా పండాలని వరుణ దేవుణ్ణి ప్రార్థిస్తూ కప్ప కాముడు అనే ఆట ఆడి దేవుని ప్రార్థించారు.

## నూతనంగా ఎన్నికైనా సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ కు గుర్తింపు పత్రం

**కోదాడ టౌన్, జూలై 13 (ప్రజా జ్యోతి):**
కోదాద,ఆదివారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియం లో జరిగిన రాష్ట్ర ఎక్సక్యూటివ్ సమావేశంలో నూతనంగా ఎన్నికైన సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ కు గుర్తింపు పత్రం




ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష,కార్యదర్శులు అల్లం ప్రభాకర్ రెడ్డి, నామా నరసింహ రావు మాట్లాడుతూ మాకు అన్ని విధాలుగా సాయసహకారాలు అందించిన రాష్ట్ర మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి సహకారంతో జిల్లా కబడ్డీ క్రీడాకారులని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తీర్చి దిద్దుతాం అని అన్నారు. అదే విదంగా మా పై నమ్మకం తో మాకు బాధ్యతలు అపగించిన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కాసాని వీరేష్ కి, మహేందర్ రెడ్డికి ప్రతేక కృతజ్ఞతలు తెలిపారు.

# సీజనల్ వ్యాధులను అరికట్టాలి

వైద్య సమస్యలు పరిష్కరించడంలో విఫలం చెందిన రాష్ట్ర ప్రభుత్వం
ప్రైవేటు వైద్య దోపిడిని నివారించాలి
ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నల్గొండ నాగయ్య, ధరావత్ రవి

**కోదాడ టౌన్, జూలై 13 (ప్రజా జ్యోతి):**
సీజనల్ వ్యాధులు అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని, ప్రైవేట్ వైద్యరంగంలో దోపిడిని అరికట్టడంలో వైద్య అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) సూర్యాపేట జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నల్గొండ నాగయ్య, ధరావత్ రవి అన్నారు. కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభం అయినందున గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర విష జ్వరాలు విజృంభించే ప్రమాదం ఉందన్నారు సీజనల్ వ్యాధులను అరికట్టే చర్యలను ప్రభుత్వం వెంటనే చేపట్టాలన్నారు. గ్రామాలలో పంచాయితీ పాలకవర్గాలు లేకపోవడం మూలంగా పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. గ్రామాలలో పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని, బ్లీచింగ్ పౌడర్, దోమల మందు పిచికారి చేయాలన్నారు. విపరీతంగా దోమలు వ్యాప్తి చెంది రకరకాల జబ్బులు వ్యాప్తి చెందుతున్నాయన్నారు. గ్రామాలలో పల్లె దవాఖానాలు మొదలుకొని మండలాలలో పీ హెచ్ సీ సెంటర్లు అనేక సమస్యలతో నడుస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరించడం సరి అయింది కాదని అన్నారు.




మండల కేంద్రాలలోని పి హెచ్ సి లో 24 గంటల వైద్య సదుపాయం కల్పించాలన్నారు. ప్రభుత్వ వైద్య రంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి, సిబ్బంది కొరత లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచి అన్ని రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వైద్య సౌకర్యాలు లేకపోవడం మూలంగా ప్రజలు ప్రైవేటు వైద్యశాలలకు వెళ్తున్నారన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులలో విపరీతమైన బిల్లులు వేసి ప్రజలను నిలువునా దోపిడీ చేస్తున్నారన్నారు. ప్రైవేట్ హాస్పిటల్లో దోపిడీని అరికట్టడంలో వైద్య అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. వైద్య రంగ సమస్యలు పరిష్కరించే వరకు ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) దశల వారి ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) జిల్లా ఉపాధ్యక్షులు బొనగిరి గిరిబాబు, కోశాధికారి బండి రవి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్
బిసి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్



**నల్గొండ జులై 13(ప్రజాజ్యోతి ప్రతినిధి):** బీసీ బిడ్డ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై అతనికి సంబంధించిన మెడిపల్లిలోని "%ు%" న్యూస్ ఛానల్ ఆఫీస్ పై దాడి చేసిన జాగృతి కార్యకర్తలు, ఎమ్మెల్సీ కవిత అనుచరుల మీద తక్షణమే పోలిస్ శాఖ వారు కేసు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్, బిసి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా లింగంగౌడ్, దీపెందర్ లు మాట్లాడుతూ "%ు%" న్యూస్ ఆఫీస్ పై జాగృతి గుండాలు దాడి చేసి ఆఫీసులోని పర్నిషన్ ధ్వంసం చేయడమే కాకుండా అక్కడ ఉన్నటువంటి సిబ్బందినీ భయభ్రాంతులకు గురిచేసి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై దాడి చేసిన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బడుగుల గొంతుక వినిపించే న్యూస్ ఛానల్ పై దాడి చేయడం అంటే రెండు కోట్ల మంది బీసీల మీద దాడి చేయడమేనని అన్నారు. ఈ దుశ్చర్య మీద ప్రభుత్వం దృష్టి సారించి తక్షణమే దోషులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బొళ్ల నాగరాజు, జిల్లా కార్యదర్శి ఎలిజాల వెంకటేశ్వర్లు, శేరి రవీందర్, నారగొని వెంకట్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పెయింటింగ్ కార్మికుల కూలి రేట్లు పెంచాలి: సీఐటీయూ



**నల్గొండ జులై 13(ప్రజాజ్యోతి ప్రతినిధి):**
పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెయింటింగ్ కార్మికుల కూలి రేట్లు పెంచుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. ఆదివారం తెలంగాణ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నూతన కమిటీ సమావేశం సుందరయ్య భవన్లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెయింటింగ్ కార్మికులకు ఇస్తున్న రేట్లు పె పెరగాల్సిన అవసరం ఉన్నది. ఆగస్టు 1నాటికి నూతన రేట్లు నిర్ణయించి అమలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతినెల 1వ తేదీ పనిబందు కచ్చితంగా అమలు జరపాలని, కార్మికులంతా పని వేళలు పాటించాలని, సభ్యత్వం కలిగిన పెయింటర్ కార్మికుడు మరణిస్తే ఆ కుటుంబానికి యూనియన్ నుండి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయాలని, పెయింటింగ్ కార్మికులకు ఉపాధి అవకాశాలు పెంచడం కోసం యూనియన్ కృషి చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. యూనియన్ అధ్యక్షులు భీమనపల్లి శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిఐటియు టౌన్ కన్వీనర్ అవుట రవీందర్, యూనియన్ గౌరవ సలహాదారులు కత్తుల జగన్, కార్యదర్శి దుప్పలపల్లి శంకర్, కోశాధికారి బైరు నరసింహ, ఉపాధ్యక్షులు బుషిపాక యాదగిరి, సహాయ కార్యదర్శి ఎస్కే జానీ, ప్రచార కార్యదర్శి ఆకారం చరణ్ , సభ్యులు కత్తుల వెంకన్న, జంజరాల శేఖర్, జంగాల యాదగిరి, గాదరి నాగరాజు, కాశీమల్ల విజయ్, ఎడ్ల రాములు, జాకటి సతీష్, కత్తుల రాములు, పిట్టల శివ తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పింఛన్దారుల జిల్లా సదస్సును విజయవంతం చేయండి.

## -భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్

**మునగాల జూలై 13 (ప్రజా జ్యోతి):-**

మునగాల మండలం కాలుకోవ గ్రామంలో వికలాంగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా ,అధికారంలోకి వచ్చినప్పుడు మరోలా ప్రవర్తిస్తూ తెలంగాణ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని, అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అధికారంలోకి వచ్చిన నెల నుంచి చేయూత పింఛన్లను అన్నింటిని పెంచుతామని ,వికలాంగులకు ఆర్టీసీలోను ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని, రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని, రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖను ,మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి వేరుచేసి ప్రత్యేక శాఖగా కొనసాగిస్తామని చెప్పిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పాలన పూర్తయిన నేటికీ వికలాంగులకు, వృద్ధులకు , వితంతువులకు, గీత కార్మికులకు, బీడీ కార్మికులకు, పెంచుతామన్న పింఛన్లు పెంచకుండా పింఛన్దారుల పట్ల ప్రదర్శిస్తున్న వివక్షను వెంటనే విడనాడి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా చేయూత పింఛన్లను అన్నింటిని పెంచాలని ముఖ్యంగా వికలాంగులకు 6000, తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిరిగానే 15000 పింఛన్లు ఇవ్వాలని, వికలాంగులకు సంబంధించిన 25 డిమాండ్లను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే చేయూత పింఛన్దారుల జిల్లా సదస్సును జిల్లాలోని వికలాంగులు, వృద్ధులు ,వితంతువులు, గీత కార్మికులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, ఇతర సామాజిక పింఛనుదారులు భారీ సంఖ్యలో తరలిరావాలని అన్నారు. ఈ కార్యక్రమానికి మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని కావున అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి గద్దం కాసిం ,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చింతా సతీష్ ,సంఘం మండల అధ్యక్షులు గోపిరెడ్డి మదన్మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.



## నాగేశ్వరరావు మృతి బాధాకరం

### మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మ సుదీర్...



**నడిగూడెం, జూలై 13, ప్రజా జ్యోతి:**

మండల కేంద్రమైన నడిగూడెం కు చెందిన కాసాని నాగేశ్వరావు ప్రమాదవశాత్తు చెట్టు పై నుండి పడి మృతి చెందడం బాధాకరమని కోదాడ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుదీర్ అన్నారు ఉత్తమ్ పద్మావతి యువసేన ఆధ్వర్యంలో ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని విరాళంగా అందజేశారు. కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, నాయకులు బియ్యాన్ని అందజేసిన అనంతరం నాగేశ్వరావు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు ఉత్తమ్ పద్మావతి యూవసేన ఆధ్వర్యంలో తనవంతుగా మండలంలో గ్రామంలో పేద కుటుంబాలకు సాయం చేయడానికి ఎల్లప్పుడు ముందు ఉంటామని చైర్పర్ పర్సన్ తెలిపారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గుండు మహేందర్ మాజీ వార్డ్ నెంబర్ ఎలుగూరి అస్స నాగరాజు సీనియర్ నాయకులు దున్న వీరాబాబు యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పల్లపు గోపాల్, గ్రామ శాఖ కార్యదర్శి మండవ నర్సయ్య శ్రీరాముల శ్రీను శ్రీకాంత్ వంశీ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే సీఎం సభను విజయవంతం చేయండి



### మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి


**మునగాల జూలై 13 (ప్రజా జ్యోతి):-**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు ఉండాలి అన్న సంకల్పంతో నేడు తిరుమలగిరిలో జరిగే కొత్త రేషన్ కార్డు ప్రారంభోత్సవ కార్యక్రమం సభను విజ యవంతం చేయాలని, ఈ కార్యక్రమా నికి రాష్ట్ర మంత్రులు ,ఎమ్మెల్యేలు ,ఎంపీలు ,ఎమ్మెల్సీలు పాల్గొంటున్నం దున మండలంలోని అన్ని గ్రామాల నుండి మండల నాయకులు ,కాంగ్రెస్ పార్టీ అభిమా నులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

## లిఫ్ట్ ఇరిగేషన్ ఎన్నికకు రైతులు హాజరు కావాలి.

### -మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి

**మునగాల జూలై 13 (ప్రజా జ్యోతి):-**



నాగార్జునసాగర్ ఎడమ కాలువ మునగాల మండల పరిధిలో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ ఎన్నికను బుధవారం మండల కేంద్రంలో ఉన్న స్థానిక రైతు వేదిక కార్యాలయంలో ఏర్పాటు చేయనున్నది కావున రైతులు సహకాలంలో హాజరు కావాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సూచన మేరకు లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ ఎన్నిక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. రైతులు సాగు చేసే పంటలకు నీళ్లు అందించేందుకు లిఫ్ట్ ఇరిగేషన్ మరమ్మతులు నిరంతరం పర్యవేక్షించేందుకు ఇరిగేషన్ కమిటీ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము ఈదారావు, మాజీ సర్పంచ్ చింతకాయల ఉపేందర్, ఎండి రషీద్, కాసర్ల శ్రీను, చింతకాయల నాగరాజు, కాసర్ల వెంకట్, మండవ శ్రీను, కొండ రామాంజి, దేవినేని రవి, సిరికొండ చందు, పసుపులేటి గోపి తదితరులు పాల్గొన్నారు

## పరిమితికి మించి వైద్యం చేయరాదు -శ్రీశైలం గౌడ్



**మునగాల జూలై 13 (ప్రజా జ్యోతి):-**

మునగాల మండల కేంద్రంలోని ది మునగాల పబ్లిక్ స్కూల్ ఆవరణంలో రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ మునగాల మండలం కమిటీ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గ్రామీణ వైద్యుల కమిటీ సమావేశం ఈ కార్యక్రమానికి మునగాల మండల గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు ఎరుకల శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రామీణ వైద్యులకు సలహాలు సూచనలు అందించి, వారు మాట్లాడుతూ పరిమితికి మించి వైద్యం చేయకూడదని, రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని అన్నారు.రాబోయే సీజన్ వ్యాధులను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ,అర్ధాంతరంగా ఆగిపోయిన పారామెడికల్ ట్రైనింగు క్లాసులు మొదలుపెట్టి సర్టిఫికెట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. మునగాల మండలంలో ఇబ్బందులు ఉన్న ఆర్.ఎం.పి, పి.ఎం.పీ. లకు సంఘం తరఫున ఆదుకుంటూ వచ్చాము అని తెలిపారు,సంఘంలోకి నూతనంగా విచ్చేసిన సభ్యులకు ఐడి కార్డు అందించారు,ఈ కార్యక్రమంలో గుణ గంటి వెంకన్న గౌడ్, ఎస్ పి. వెంకటప్పయ్య , దొంతగాని రవి బాబు భూతం శ్రీనివాస్, చిలుకూరు ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, నడిగూడెం గౌరవ అధ్యక్షులు వి ఎల్ ఎం గౌడ్, ఉపేంద్ర చారి వెలుగోరి అనిల్ కుమార్, ఆదినారాయణ, కనకాచారి, నరసింహారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మండవ శ్రీనివాస్ గౌడ్, నరసింహుల గూడెం జానీ పాషా, , వివిధ మండలంలోని అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్లను వాడుకలోకి తీసుకురావాలి

### సిపిఐ చిట్యాల మండల కార్యదర్శి ఎండి అక్బర్



**చిట్యాల జూలై 13(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

నల్గొండ జిల్లా, చిట్యాల పట్టణ కేంద్రంలో గల ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్న మరుగుదొడ్లను వాడకంలోకి తీసుకురావాలని సిపిఐ చిట్యాల మండల కార్యదర్శి ఎండి అక్బర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం బస్టాండ్ లో ఉన్న మరుగుదొడ్ల పరిశీలనను చిట్యాల పట్టణ సిపిఐ నాయకులతో కలిసి పరిశీలించడం జరిగినది. ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్న మరుగుదొడ్ల గదులు గత రెండు నెలలుగా తాళాలు వేసి ఉంచడం జరుగుతుందన్నారు మరుగుదొడ్ల వాడకం లేకపోవడం వల్ల ప్రయాణికులు మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఆర్టీసీ బస్టాండ్ లో మరుగుదొడ్లను వాడు కం లోకి తీసుకొచ్చి ప్రయాణికుల ఇబ్బందులను తీర్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చిట్యాల పట్టణ కార్యదర్శి ఎస్కే షరీఫ్, నాయకులు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అడవిలో మృతదేహం...

**ఖమ్మం జిల్లా వాసిని ఇక్కడికి తీసుకొచ్చి హత్య**
**కనిపించడం లేదంటూ కుటుంబ సభ్యులు కంప్లైంట్**
**కొణిజర్ల పోలీసుల విచారణలో బయటపడ్డ హత్య**



**చింతలపాలెం జూలై 13 (ప్రజా జ్యోతి)** : చింతలపాలెం మండలం క్రిష్టపురం గ్రామ పరిధిలోని అటవీ ప్రాంతంలో మహిళ మృతదేహం సంచలనం సృష్టించింది. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల పోలీసుల విచారణలో ఇక్కడ హత్య చేసినట్టు తేలడంతో చింతలపాలెం పోలీసుల సహకారంతో ఘటన స్థలానికి చేరుకొని విచారణ ప్రారంభించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం టేకుల తండా కు చెందిన భూక్యా అసలీ (40) గా గుర్తించారు. అసలీ తన భర్త శివలాల్ ను విడిచి పిల్లలతో కొణిజర్ల మండలం విక్రంపురి గ్రామంలో జీవిస్తుంది. అక్కడ మదన్ అనే వ్యక్తి తో సహజీవనం చేస్తుంది. అయితే ఇటీవల వీరి మధ్య ఏర్పడిన మనస్పర్ధలతో మదన్ ఆమెను చంపేందుకు కుట్రపన్నాడు. అసలీ ను చంపేందుకు తన స్నేహితులైన ఇద్దరిని సుపారీ మాట్లాడి హత్యకు పురమాయించాడు. వాళ్ళిద్దరూ అసలీ కు మాయమాటలు చెప్పి క్రిష్టపురం అటవీ లోకి తీసుకెళ్లి తమలపాకులో విష పదార్థం పెట్టి చంపారు. అసలీ కనిపించడం లేదంటూ ఆమె కుటుంబ సభ్యులు ఐదు రోజుల క్రితం కొణిజర్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు మదన్ ను తమదైన శైలిలో విచారించగా హత్య ఉదంతం బయట పడింది. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## భక్తిశ్రద్ధలతో పెద్దమ్మతల్లి బోనాల పండుగ



**భూదాన్ పోచంపల్లి, జూలై 13 (ప్రజాజ్యోతి)**
మున్సిపాలిటీ పరిధిలోని మాధవ నగర్ కాలనీలో ఆదివారం రోజున భక్తిశ్రద్ధలతో పెద్దమ్మతల్లి బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పెద్దమ్మ తల్లికి బోనాలను సమర్పించారు. అలాగే అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ మాజీ కౌన్సిలర్ గుండు మధు, భోగా భానుమతి విష్ణు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు భోగ గణేష్ ఉపాధ్యక్షులు కోడి చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి కాన కోటి నాగులు సహాయ కార్యదర్శి మోషం గోవర్ధన్ కోశాధికారి అంద రికోటి వెంకటేష్ దేవాలయ అధ్యక్షుడు యంబ యాదగిరి భోగ కు మార్ ప్రధాన కార్యదర్శి బిట్ల గణేష్ కోశాధికారి అందేకోటి ధనరాజ్ సహాయ కార్యదర్శి పోట్లబర్తిని బాలరత్నం సభ్యులు మూషం మహేష్ మిరియాల వెంకటేష్ గణేష్ కోటేశ్వర్ బోడ నారాయణ గుండు గణేష్ బింగి సత్తయ్య అంది నాగేశ్వర్ యాదగిరి పాల్గొన్నారు.

## ఘనంగా ఆ"పూర్వ ఆత్మీయ సమ్మేళనం



**భూదాన్ పోచంపల్లి, జూలై 13 (ప్రజాజ్యోతి)**
పురపాలక కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల 2008–2010 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం రోజున స్థానిక ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. అలాగే తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువా మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేపల్లి గోవర్ధన్, నల్ల వెంకటేష్ విద్యార్థులు ముక్తాల నరసింహ, అనందాసు బాలకృష్ణ, తండ శ్రీశైలం,ఏర్వ విగ్నేష్, చేరాల లింగస్వామి, సీత శ్రవణ్, కొయ్యడ శ్రీనివాస్, కట్కూరి లింగస్వామి, ఏండి సాబేర్, బళ్లారి బిక్షపతి, రాము, మహేష్, ప్రసాద్ గుండు ప్రవీణ్, సంజు, భాను వడ్డేపల్లి సూర్య కుమారి, శ్రీలక్ష్మి,బొంగు కీర్తి, ఝాన్సీ, మాధవి, శ్రీలత, భార్గవి, అరుణ, కళ్యాణి, కవిత, నాగమణి, స్వాతి, త్రివేణి, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట బందోబస్తు - జిల్లా ఎస్పీ



**తుంగతుర్తి (తిరుమలగిరి), జూలై 13, (ప్రజా జ్యోతి):**
నేడు తిరుమలగిరి మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన, బహిరంగ సభకు సంబంధించి అన్ని భద్రత ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. ఆదివారం తిరుమలగిరి మండల కేంద్రంలో విలేకరుల తో ఆయన మాట్లాడుతూ... అన్ని శాఖల సిబ్బందితో సమన్వయంగా 1200 మంది పోలీసు సిబ్బంది బందోబస్తు విధులు నిర్వర్తిస్తారు అన్నారు. సూర్యాపేట జిల్లా పోలీస్ సిబ్బంది, నల్గొండ, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాల సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. సామాన్యులకు, బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వహిస్తారన్నారు, పార్కింగ్ ప్రదేశాలను వాహనదారులకు చూపిస్తూ ట్రాఫిక్ సిగ్నల్స్ ఉంటాయన్నారు. అనంతరం పోలీసు బందోబస్తు ఏర్పాట్లు, సెక్యూరిటీ మేనేజ్మెంట్, బహిరంగ సభ ప్రాంగణంలో సెక్యూరిటీ, ఎలిప్యాడ్ ను పరిశీలించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, డీఎస్పీ లు ప్రసన్న కుమార్, శ్రీధర్, శ్రీనివాస్ రావు, సురేష్ కుమార్, మొగలయ్య, రవి, వెంకట్ రెడ్డి, సీఐ లు, ఎస్సై లు, సిబ్బంది ఉన్నారు.

## కంటి సమస్యతో ఏ ఒక్కరు బాధపడకూడదు

**ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి**



**మర్రిగూడెం,జూలై,13(ప్రజా జ్యోతి):**
మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐదవ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే నాలుగు ఉచిత కంటి వైద్య శిబిరాలతో 682 మందికి సక్సెస్ ఫుల్ గా కంటి ఆపరేషన్లు పూర్తి, మునుగోడు నియోజకవర్గంలో కంటి సమస్యతో బాధపడేవారు ఏ ఒక్కరు ఉండకూడదు. 10 పదివేల మందికి కంటి శస్త్ర చికిత్సలు చేయించేలా ప్రణాళికలు కంటి వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ప్రతి ఒక్కరిని పేరుపేరునా ఆత్మీయ పలకరింపు వైద్య పరీక్షల అనంతరం భోజనం వడ్డించి ప్రతి ఒక్కరికి కడుపునిండా భోజనం పెట్టి పంపించారు. ఆదివారం జరిగిన ఐదవ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో మర్రిగూడ మండల వ్యాప్తంగా 900 మందికి వైద్య పరీక్షలు, వీరిలో 230 మంది కంటి ఆపరేషన్లకు ఎంపికయ్యారు.. వెంటనే 129 మందిని హైదరాబాద్ గచ్చిబౌలిలోని శంకరా కంటి ఆసుపత్రికి ఆపరేషన్ కి తరలించారు.. మిగిలిన 101 మందిని తర్వాత పంపిస్తారు.

## ఇందిరమ్మ కాలనీ వాసులకు ఇంటి పట్టాలు ఇవ్వాలి




**కోదాడ టౌన్, జూలై 13( ప్రజా జ్యోతి):**
కోదాడ పట్టణ పరిధిలోని లక్ష్మీపురం ఇందిరమ్మ కాలనీవాసులకు 2007 జనవరి 6న భూమి పూజతో ప్రారంభమై 54 ఎకరాల విస్తీర్ణంలో అలనాటి కోదాడ మేజర్ గ్రామపంచాయతీ గా ఉన్న 20 వార్డుల్లోని లబ్ధిదారులందరికీ గ్రామసభల ద్వారా ఎంపిక చేసి స్థలాలు కేటాయించారు. 18 సంవత్సరాలు గడుస్తున్న నీటికి ఇంటి పట్టాలు ఇవ్వక మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో లేక కాలనీవాసులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. గతంలో దీక్షలు ధర్నాలు వినతులు ఆభరణ నిరాహార దీక్షలు సైతం చేసిన 2013లో లో ఉంది అధికారులు హామీ ఇచ్చి దీక్షను విరమింప చేశారు అయినా నేటి వరకు కార్యాచరణ దాల్చలేదు నాడు మంత్రి నేడు మంత్రి గారు గా ఉన్న ఎమ్మెల్యే సైతం అలనాడు ఇది మా మానస పుత్రిక దీ అభివృద్ధి చేస్తామన్న వారి మాటల్ని గుర్తు చేస్తూ, రెవెన్యూ మున్సిపాలిటీ అధికార యంత్రాంగం గుర్తించి ఇంటి పట్టాలు ఇవ్వాలని లేనియెడల మరో మారు ఆమరణ నిరాహారదీక్షకు సైతం సిద్ధమని వశీరుద్దీన్ తెలిపారు.

## కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ దార

**ఉచిత కంటి వైద్య శిబిరంలో వైద్యం అందిస్తున్న హేమ**

**మునుగోడు :జులై,13, (ప్రజా జ్యోతి)న్యూస్**
మండల పరిధిలోని రావి గూడెం గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ గుర్రం అంజయ్య కుతూరు (హేమ) ఉచిత కంటి వైద్య శిబిరంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐదవ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా ఆదివారం రోజున ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు ఉచిత కంటి ఆపరేషన్లో తన వృత్తిలో భాగంగా వైద్య సహాయాలు అందించారు.



# తీన్మార్ మల్లన్నపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**దోషులపై హత్యాయత్నం కేసులు నమోదు చేయాలి**

**తెలంగాణ గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేతావత్ బాబురాం నాయక్**

**దేవరకొండ, జూన్ 13(ప్రజా జ్యోతి)**



తీన్మార్ మల్లన్న పైన, ఆయన కార్యాలయంపై ఇటీవల జరిగిన దాడిని తెలంగాణ గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షుడైన కేతావత్ బాబురాం నాయక్ తీవ్రంగా ఖండించారు. ఈ దాడి వెనుక రాజకీయ కుట్రలే ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఇది కేవలం ఒక వ్యక్తి పై దాడి కాదు %-% ఇది బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ వర్గాలపై జరుగుతున్న చైతన్య దమనంగా పరిగణించాల్సిన ఘటన అని బాబురాం నాయక్ అన్నారు. సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న మల్లన్న లాంటి నాయకులపై దాడులు చేయడం అనేది ప్రజాస్వామ్యానికి చేసిన ద్రోహమని ఆయన పేర్కొన్నారు. ఈ దాడికి పాల్పడిన గూండాలపై వెంటనే హత్యాయత్నం కింద కేసులు నమోదు చేయాలని, అలాగే ఈ దాడికి ప్రేరణ ఇచ్చిన నేతలపై కూడా చట్టపరమైన విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకోవాలని కేతావత్ బాబురాం నాయక్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలన్న డిమాండ్‌పై ఇప్పటికీ స్పష్టత ఇవ్వకుండా ఉండటం కూడా ఈ దాడుల వెనుక రాజకీయ మతలబు ఉన్నదనే అనుమానాలకు తావిస్తోంది అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ దాడి నేపథ్యంలో బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనారిటీ కుల సంఘాలు కలిసి పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధంగా ఉన్నాయని బాబురాం నాయక్ హెచ్చరించారు.

# భక్తి శ్రద్ధలతో ఆందోల్ మైసమ్మ బోనాలు





**దప్పు చప్పుళ్లతో మారుమోగిన ఆలయ ప్రాగణం**

**అమ్మవారికి బోనాలు సమర్పించిన మహిళలు**

**చౌటుప్పల్, జూలై 13 ( ప్రజా జ్యోతి)**

చౌటుప్పల్ మండలం దండు మల్కాపురంలో వెలసిన శ్రీ అందోల్ మైసమ్మ దేవస్థానంలో 20వ బోనాల మహోత్సవం ఆదివారం అత్యంత దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా దేవస్థానం చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డి, కార్యనిర్వహణ అధికారి ఎస్.మోహన్ బాబు భక్తులతో కలిసి అమ్మవారికి బోనం సమర్పించారు. శివసత్తుల నృత్యాలు, డప్పు చప్పుళ్లతో ఆలయ ప్రాగణం మారు మోగింది. దండు మల్కాపురం మరియు నలుమూలల గ్రామాల నుంచి మహిళలు నెత్తిన బోనం పెట్టుకుని మైసమ్మ ఆలయానికి తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. దీంతో మైసమ్మ ఆలయం కిటకటలాడింది. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు పబ్బు రాజు గౌడ్, ఎల్వర్తి యాదగిరి, ధర్మకర్తలు బుర్ర స్వామి, అత్తాపురం అంజిరెడ్డి ,చిట్టంపల్లి జంగయ్య ,కంచర్ల ప్రవీణ్ రెడ్డి, సోమ రాఘవేందర్ రెడ్డి, ఎలవర్తి రవీందర్, గుండ్ల అశోక్ ,ఎల్లంకి రమేష్ చారి, శ్రీమతి సంగం యాదమ్మ మల్లేష్ ,ఫకీరు గణేష్ రెడ్డి ,చేపూరి మహేష్ ,ఈదుదుల లింగస్వామి ,పబ్బు కిరణ్ గౌడ్ ,శివప్రసాద్ శర్మ అర్చకులు మరియు సిబ్బంది ఏ, సత్తిరెడ్డి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అరెస్టులతో ప్రశ్నించే గొంతులను ఆపలేరు

**బిఆర్ఎస్ యువజన నాయకుడు పెరుమాల్ల సతీష్**

**పాలక వీడు, జులై 13(ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుండి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బయట కంటే పోలీస్ స్టేషన్ లో ఉండుడే ఎక్కువ అయిందని బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్ అన్నారు. సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గం లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి వస్తున్నందుకుగాను పాలక వీడు మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఒకరోజు ముందే పోలీస్ వాళ్ళు పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం చాలా దుర్మార్గమని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తప్పకుండా అడ్డుకుంటారనే భయంతోనే మా మా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ముందస్తు అరెస్టులు చేయడం చాలా దుర్మార్గం, అక్రమ అరెస్టుల తోటి ప్రజల గొంతును నొక్కలేరని




అన్నారు.ఇట్టి కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, నాగయ్య, రమేష్, వీరబాబు, దాసు తదితరులు పాల్గొన్నారు.

## కల్మెట్ తండాలో ఘనంగా శీతల పండుగ



**పాలక వీడు, జులై 13)ప్రజా జ్యోతి):**

జాన్ పహాడ్ దర్గా కల్మెట్ తండాలో గిరిజన ప్రజలు ఘనంగా శీతల పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి కెళావత్ మధు నాయక్ మాట్లాడుతూ తరతరాల ఆనవాయితీగా వస్తున్న ఈ పండుగను జులై మాసంలో నిర్వహిస్తున్నామని, అదేవిధంగా ఈ పండుగ యొక్క ముఖ్య ఉద్దేశం గిరిజన ప్రజలు తాము ఏడుగురు అమ్మవార్లైన శీతల భవాని కి తెచ్చిన నైవేద్యాన్ని పొట్టేళ్ల, కోడి రక్తంలో కలిపి పశువులపై చల్లడం జరుగుతుంది. దీనివల్ల పశువులకు అంటు వ్యాధులు రాకుండా ఉంటాయని, శీతల భవాని కాపాడుతుందని మా యొక్క నమ్మకం అన్నారు. అదేవిధంగా గిరిజన నాయకులుగా మేము రాష్ట్రంలో ఉన్న బంజారా ప్రజలందరూ ఒకేరోజు శీతల పండగలు నిర్వహించే విధంగా కృషి చేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం బంజారుల దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా సెలవు దినం గా ప్రకటించడంతోపాటు, బంజారా భాషను ఎనిమిదో షెడ్యూల్లో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి అభివృద్ధి ప్రదాత ఉత్తంకుమార్ రెడ్డి కి బంజారాల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతూ శీతల, తీజ్ పండుగను గుర్తించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్ నాయక్, ధీరావత్ బాల్ సన్ నాయక్, చరణ్ నాయక్, రాము నాయక్, భారత్ నాయక్, గ్రామ పెద్దలు బాలు నాయక్, లక్పతి నాయక్, హేమానాయక్, మాజీ సర్పంచి గోరి, మాజీ ఎంపిటిసి విజయ వెంకటి నాయక్, లచ్చు నాయక్, ధర్మానాయక్, మోతిలాల్ నాయక్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 66 వేల ఆర్థిక సాయం అందజేత



**చిట్యాల జులై 13(ప్రజాజ్యోతి ప్రతినిధి):** నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాల మండలంలోని పెద్దగాపర్తి గ్రామానికి చెందిన ఇస్మాయిల్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. పెద్ద కాపర్తి జిల్లా ఉన్నత పాఠశాలలో ఇస్మాయిల్ తో పాటు పదవ తరగతి చదువుకున్న స్నేహితులు ఆదివారం ఇస్మాయిల్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఇస్మాయిల్ ఇద్దరు కుమార్తెల పేరున పోస్ట్ ఆఫీస్ లో 66వేల రూపాయలు నగదు ఫిక్స్ డిపాజిట్ చేసి అతని భార్యకు అందజేశారు. ఈ సందర్భంగా తోటి విద్యార్థులను పలువురు అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి



**చిట్యాల జులై 13(ప్రజాజ్యోతి ప్రతినిధి):** రోజువారి పనికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన చిట్యాల మండలం, ఎల్లికట్టే గ్రామ శివారులో చోటుచేసుకుంది కట్టంగూరు మండలం ఇస్మాయిల్ పెల్లి గ్రామానికి చెందిన మాధ నరసింహ ఈ నెల 10వ తారీఖున సెంట్రింగ్ పనిలో భాగంగా మునుగోడుకు వెళ్లి సాయంత్రం తన ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఎలుకట్టే గ్రామ సమీపంలో అశోక్ లేలాండ్ వాహనం అజాగ్రత్తగా వస్తు వేగంగా ఢీకొట్టింది దీంతో ద్విచక్ర వాహనంపై ఉన్న మాద నరసింహ (50) తలకు తీవ్రంగా గాయాలయ్యాయి, చికిత్స నిమిత్తం ఎల్బీనగర్ కామినేని ఆసుపత్రికి తరలించగా శనివారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుడి కుమారుడు హరికృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రవికుమార్ తెలిపారు.

## మానవత్వం చాటుకున్న విద్యార్థినీలు

**తోటి విద్యార్థినికి నిత్యవసర సామాగ్రి అందజేత**



**చిట్యాల జులై 13(ప్రజాజ్యోతి ప్రతినిధి):** నల్గొండ జిల్లా, చిట్యాల మండలం నేరడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీలు గొప్ప మానవత్వం, మనసును చాటుకున్నారు. తోటి విద్యార్థిని వడ్డేపల్లి మహేశ్వరి తండ్రి వడ్డేపల్లి సైదులు (40) గత వారం రోజుల క్రితం పొలం పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు మృతి చెందారు. దీంతో మహేశ్వరి పాటు చదువుకున్న స్నేహితులంతా కలిసి బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించి అనంతరం విద్యార్థినీలు అంత కలిసి తాము పొదుపు చేసుకున్న డబ్బుతో నిత్యవసర సామాగ్రిని అందించి మానవత్వం చాటుకున్నారు. దీంతో విద్యార్థినిలు స్నేహితురాలి పట్ల చూపించిన దయా హృదయాన్ని చూసి గ్రామస్తులు, పలువురు అభినందించారు.

## ఆస్తి ఇయ్యక పోతే అంతం చేస్తాం...!

-మొదటిపేజీ తరువాయి

దిలీప్ రెడ్డి పేరుపై రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు. ఇట్టి విషయాన్ని మనసులో పెట్టుకున్న తమ పెద్ద కుమారుడి కుటుంబం గతంలో తమపై దాడి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆ సంఘటన సోషల్ మీడియాలో వైరల్ గా మారడం తో వారి పై కేసు నమోదు అయిన ట్లు తెలిపారు.కాగా మా మనవడు దిలీప్ రెడ్డి తన పేరు పై రిజిస్ట్రే షన్ చేసిన భూమిని సాగు నిమిత్తం ఆదివారం అతను దున్నుతుం డగా మా పెద్ద కుమారుడి కుటుంబం అతన్ని, తమను అడ్డుకొని నానా దుర్భాషలాడుతూ, దౌర్జన్యం చేస్తూ బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. అంతేగాక దిలీప్ రెడ్డి పై రిజిస్ట్రేషన్ చేసి ఉన్న భూమిని తిరిగి తీసుకోవాలని, అది వారి పేరుపై రిజిస్ట్రేషన్ చేయాలని లేకపోతే అంతు చూస్తామని బెదిరిస్తున్నట్లు ఆరోపించారు. తమ పెద్ద కుమారుడి కుటుంబం నుంచి తమకు రక్షణ కల్పించాలని వృద్ధ దంపతులు డి ఎస్పీ కార్యాలయంలో పిర్యాదు చేసినట్లు తెలిపారు.

# పెటికి కుల ఆత్మగౌరవ భవనం పూర్తి చేసే బాధ్యత ప్రతి ఒక్కరిది

ఐక్యంగా ఉండి సూర్యాపేటలో భవన నిర్మాణం పూర్తి చేయాలి

పని చేసే వారిని విమర్శిస్తే ఊరుకునేది లేదు

సూర్యాపేట పట్టణ పెటికి సంఘం అధ్యక్షులుగా పత్తిపాక వేణుధర్

నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించిన కుల పెద్దలు,మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 13(ప్రజాజ్యోతి):** పెటికి కులస్తులంతా ఎక్కడా ఉన్నా కలసికట్టుగా ముందుకు సాగుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో పెటికి కుల ఆత్మగౌరవ భవన నిర్మాణం పూర్తి చేసి మన ఐక్యతను చాటాలని తెలంగాణ రాష్ట్ర పెటికి సంఘం అధ్యక్షులు మద్దా లింగయ్య అన్నారు.పెటికి సంఘం సూర్యాపేట పట్టణ నూతన కార్యవర్గ గౌరవాధ్యక్షులుగా బంధు వీరయ్య,అధ్యక్షులుగా పత్తిపాక వేణుధర్, సహాయ అధ్యక్షులుగా యర్రంశెట్టి రామలింగయ్య,ప్రధాన కార్యదర్శిగా పోతరాజు నర్సయ్య,కోశాదికారిగా సోమిశెట్టి లింగయ్య,సంయుక్త కార్యదర్శిగా నట్టె కిరణ్,ప్రచార కార్యదర్శిగా దేవరగట్ల సతీష్ లు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ఆదివారం స్థానిక ప్రతిష్ట బి ఫార్మసి కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.సూర్యాపేట పట్టణ నూతన కార్యవర్గం ప్రతి ఒక్కరిని కలుపుకొని పోతూ సీనియర్ల సలహాలతో ముందుకెళుతూ సంఘ పటిష్టతకు పాటుపడాలన్నారు.కుల ప్రముఖులు,సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, హైద్రాబాద్ పెటికి హాస్టల్ మాజీ అధ్యక్షులు అంగిరేకుల నాగార్జున,ప్రతిష్ట బిఫార్మసి కళాశాల చైర్మన్ డాక్టర్ మిన్న శివరామక్రిష్టలు మాట్లాడుతూ అందరి సహకారంతో సూర్యాపేట జిల్లా కేంద్రంలో పెటికి కులస్తుల ఆత్మగౌరవ భవనానికి భూమిని సాధించుకోవడం జరిగిందన్నారు.భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా అందరికి ఆదర్శంగా భవన నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.భవన నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.కోకాపేట పెటికి భవన నిర్మాణ కమిటీ చైర్మన్ గటిక విజయ్ కుమార్ మాట్లాడుతూ సంఘం కోసం పని చేసే వారికి ఎలాంటి లాభాపేక్ష ఉండదని ఒక్కో సమయంలో తమ సొంత డబ్బులు పెట్టుకొని కూడా సంఘానికి సేవ చేయాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. అలా పని చేసే వారిని విమర్శిస్తే ఊరుకునేది లేదని సోషల్ మీడియాలో చిట్ చాట్ చేస్తూ విమర్శలు చేస్తే ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు.రెండు రాష్ట్రాలకు వారధిగా ఉన్న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జాతీయ రహదారి వెంట పెటికి కుల ఆత్మగౌరవ భవనాన్ని యావత్ తెలంగాణాకు ఆదర్శంగా నిర్మించుకోవాలన్నారు.అందుకోసం ప్రత్యేకంగా కమిటీలు వేసుకొని అందరిని కలుపుకొని ముందుకు సాగితే భవన నిర్మాణం సకాలంలో పూర్తి అవుతుందన్నారు.అనంతరం నూతన కార్యవర్గంచే ప్రమాణస్వీకారం చేయించడంతో పాటు జాతీయ రహదారి వెంట ఉన్న పెటికి కుల ఆత్మగౌరవ భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు.సూర్యాపేట పట్టణ సంఘం మాజీ అధ్యక్షులు బాల్తు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సుంకరి ఆనంద్, పెటికి విద్యార్థి వసతి గ్రుహ చైర్మన్ డాక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర అధికార ప్రతినిది సుందరి విజయభాస్కర్, పీసీసీ మెంబర్ దొంగరి వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ సభ్యులు సుంకరి అజయ్కుమార్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి బందు శ్రీదర్, సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనపర్తి లక్ష్మినారాయణ, సముద్రాల రాంబాబు, కోదాడ పెటికి హాస్టల్ మాజీ అధ్యక్షులు బొలిశెట్టి క్రిష్ణయ్య, మాజీ జడ్పీటీసీ కోట మల్లికార్జున్, హాస్టల్ మాజీ ఉపాధ్యక్షులు వలిశెట్టి సత్యనారాయణ, నల్లగొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముత్తినేని శ్యాంసుందర్, వీరరాఘవులు, కోదాడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వర్రావు, మాజీ కౌన్సిలర్ సుంకరి రమేష్, యర్రంశెట్టి ఉపేందర్, కోదాడ హాస్టల్ గౌరవాధ్యక్షులు పాయలి కోటేశ్వర్రావు, అధ్యక్షులు హసనాబాద రాజేష్, నల్లగొండ హాస్టల్ అధ్యక్ష, కార్యదర్శులు వలిశెట్టి హరి, సముద్రాల నారాయణ, మిర్యాలగూడెం సంఘం అధ్యక్షులు బొలిశెట్టి భిక్షపతి, బందు క్రిష్టయ్య,పిన్నెని మల్లికార్జున్,సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బొలిశెట్టి మదు,పట్టణ కోశాధికారి సుంకరి లింగమూర్తి,సంద్యాల వినోద్ తదితరులు ఉన్నారు.

## చిట్యాల లారీ అసోసియేషన్ అధ్యక్షుడిగా పాటి దివాకర్ రెడ్డి ఎన్నిక

లారీ ఓనర్స్, డ్రైవర్స్, సమస్యలపై కృషి చేస్తా.....


పాటి దివాకర్ రెడ్డి



చిట్యాల జులై 13(ప్రజాజ్యోతి ప్రతినిధి ): చిట్యాల లారీ అసోసియేషన్ ఓనర్స్ నూతన ఎన్నికను ఆదివారం లారీ అసోసియేషన్ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ ఎన్నికలో గౌరవ అధ్యక్షుడిగా గడ్డం సత్తిరెడ్డి, ముఖ్య సలహాదారులుగా ముద్దగొని శ్రీనివాస్ గౌడ్, అధ్యక్షుడిగా పాటి దివాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అక్కనపల్లి గణేష్, కోశాధికారిగా భగవాన్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ అన్వర్, చిట్టి రెడ్డి భూపాల్ రెడ్డి, సహాయ కార్యదర్శిలుగా పోలగోని వెంకన్న, రావుల కర్ణాకర్, కార్యనిర్వహణ కార్యదర్శిగా జడల భూషయ్య, పాటు పలువురుని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షుడిగా ఎన్నికైన దివాకర్ రెడ్డి మాట్లాడుతూ లారీ అసోసియేషన్, ఓనర్స్, డ్రైవర్స్, సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్క సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై దాడి అమానుషం

**బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్**



**మిర్యాలగూడ, జులై 13,(ప్రజాజ్యోతి):** హైదరాబాదులో బీసీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై దాడి చేయడం అమానుషమన్నారు బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్. ఆదివారం స్థానికంగా మాట్లాడుతూ బిసి ఎమ్మెల్సీ అయినటువంటి తీన్మార్ మల్లన్న పై బీ,ఆర్,ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత అనుచరులు క్యూ న్యూస్ కార్యాలయంపై, మల్లన్న పై దాడి చేయడాన్ని రాష్ట్ర బీసీ సమాజమంతా తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు అలాగే మల్లన్న గన్మెన్లపై విచక్షణ రహితంగా దాడి చేసిన తెలంగాణ జాగృతి గుండాలపై పోలీసు వారు కఠిన చర్యలు తీసుకో వాలన్నారు.బీసీ సమస్య లపై నిరంతరం పోరాటం చేస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై దాడి చేసిన వారిని తక్షణమే గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే బీసీలు తిరగబడే అవకాశం కూడా ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలు సహనం కోల్పోతే. కవిత బయట తిరిగే అవకాశం కూడా ఉండదని ఆయన హెచ్చరించారు. కాబట్టి కార్యాలయంపై మరియు మల్లన్న వ్యక్తిగత సిబ్బంది పై దాడి చేసిన వారందరిపై కఠిన చర్యలు తీసుకోకపోతే మాత్రం బీసీ లందరూ పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు